తెలుగు దినపత్రిక

# తపస్వీ

క్రీడా / సినిమా

— నిజం.. నిస్పక్షపాతం.. నిబద్ధత —

గురువారం
30
జూలై 2026
JULY 30, 2026
ప్రారంభ ధర: రూ.6

సంపుటి : 01 | సంచిక : 176 | స్పోర్ట్స్ | సినిమా | వినోదం | ప్రత్యేక కథనాలు | www.tpasvikreeda.in



## జాతీయ జట్టుకు వీడ్కోలు



ఫుట్‌బాల్, బ్రెజిల్ జాతీయ జట్టుకు వీడ్కోలు పలుకుతున్నట్టు దిగ్గజ ఆటగాడు నెయ్మార్ (34) జూనియర్ తెలిపాడు. 16 సంవత్సరాల కెరీర్ నుంచి రిటైర్ అవుతున్నట్టు అతడు అధికారికంగా బుధవారం వెల్లడించాడు. బ్రెజిల్ తరపున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అతడు రికార్డు నెలకొల్పాడు. ఫిఫా వరల్డ్ కప్-2026లో లీగ్ దశలో బ్రెజిల్ నార్వే చేతిలో 2-1 తేడాతో ఓడిపోయింది. దీంతో వరల్డ్ కప్ నుంచి బ్రెజిల్ నిష్క్రమించింది. అప్పుడు జాతీయ జట్టుకు రిటైర్‌మెంట్ ప్రకటించాడు.

## 10,000 మీటర్ల పరుగులో.. గుల్వీర్ సింగ్‌కు సిల్వర్ మెడల్

భారత అథ్లెట్ గుల్వీర్ సింగ్ చరిత్ర సృష్టించాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో మెన్స్ 10వేల మీటర్ల ఈవెంట్‌లో పతకం సాధించిన తొలి భారతీయుడిగా నిలిచాడు. ఆ ఈవెంట్‌లో గుల్వీర్ .. రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. జాతీయ రికార్డు హోల్డర్ అయిన గుల్వీర్.. కామన్‌వెల్త్ గేమ్స్‌లో ఇండియాకు అథ్లెటిక్స్‌లో రెండో సిల్వర్ మెడల్ అందించాడు. ఇదే మెగా ఈవెంట్‌లో మెన్స్ హై జంప్ కేటగిరీలో సర్వేష్ కుషారే కూడా సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. గుల్వీర్ సింగ్ 27:49.78 సెకన్లలో పదివేల మీటర్ల పరుగును ఫినిష్ చేశాడు. మొదటి స్థానంలో ఆస్ట్రేలియా అథ్లెట్ జ్రే రాబిన్సన్ ఉన్నాడు. 27:48.93 సెకండ్ల టైంతో రాబిన్సన్ స్వర్ణ పతకాన్ని ఎగరేసుకుపోయాడు.






## రాత్రికి రాత్రే ఐసీసీని షేక్ చేసిన వైభవ్ సూర్యవంశీ..

జింబాబ్వే గడ్డపై భారత యువ జట్టు అదరగొట్టింది. హరారే వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో టీమిండియా 3-0 తేడాతో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఈ సిరీస్ విజయంలో ముఖ్య భూమిక పోషించింది 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలి సిరీస్‌లోనే తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం మూడు మ్యాచ్‌లోనే 50.33 సగటుతో 151 పరుగులు రాబట్టి ఏకంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ అద్భుతమైన ప్రదర్శన అతనికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారీ ప్రమోషన్ తెచ్చిపెట్టింది. రాత్రికి రాత్రే ఏకంగా 230 స్థానాలను అధిగమించి, తన కెరీర్‌లోనే అత్యుత్తమంగా 48వ ర్యాంకుకు చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 536 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. చిన్న వయసులోనే ఇంతటి అద్భుత ప్రదర్శన చేసిన వైభవ్ భవిష్యత్తులో టీమిండియాకు పటిష్టమైన పునాదిగా మారతాడని క్రీడా విశ్లేషకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## 'అప్పుడు రానా - ఇప్పుడు పృథ్వీరాజ్'

దర్శకధీరుడు రాజమౌళితో కలిసి పనిచేయాలని ఎంతోమంది నటీనటులు ఎదురుచూస్తుంటారు. అందుకోసం అవసరమైతే తమ ఇతర కమిట్‌మెంట్లను సైతం పక్కన పెట్టేసే మొత్తం టైం లైన్‌ను అంతా ఆ ప్రాజెక్టు కోసమే కేటాయిస్తారు. 'బాహుబలి' కోసం ప్రభాస్ మాత్రమే కాదు రానా కూడా కేటాయించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా ఐదు సంవత్సరాలు ఆ సినిమాకే అంకితం చేశారు. ప్రభాస్ మాత్రమే కాదు జక్కన్నతో ఎవరు సినిమా చేసినా ఇతర ప్రాజెక్టులను పక్కన పెట్టాల్సిందే!





## రిషబ్ శెట్టికి అరుదైన గౌరవం - 'లీడర్‌షిప్ ఇన్ సినిమా'




'కాంతార' చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు, దర్శకుడు, నిర్మాత రిషబ్ శెట్టికి అరుదైన గౌరవం లభించింది. భారతీయ సినిమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చినందుకుగాను ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ 'లీడర్‌షిప్ ఇన్ సినిమా అవార్డు'తో సత్కరించనున్నారు. ఆస్ట్రేలియాలో జరగనున్న ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న రిషబ్ శెట్టికి ఆగస్టు 13న ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఆ ఇద్దరి వల్లే నా జీవితం మారింది..



గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహార్ తన సినీ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిన ఇద్దరు ప్రముఖులపై ప్రశంసలు కురిపించాడు. తన తండ్రి యశ్ రాజ్ ఫిలింస్ అధినేత, ప్రపంచ నిర్మాత, దర్శకుడు ఆదిత్య చోప్రా, బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌లను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.

## జక్కన్నే లక్ష్యం.. ప్రపంచ దృష్టిని ఆకర్షించాలి!



భారతీయ సినిమాను ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టాలనే తన లక్ష్యమని దర్శకుడు రాజమౌళి మరోసారి స్పష్టం చేశారు. కథ, సాంకేతిక వైవిధ్యం, భావోద్వేగం ఈ మూడింటి కలయికతోనే ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చని అన్నారు. తన చిత్రాలతో ప్రాంతీయ సైతం భారతీయ మనసు దోచుకుంటాయని, ప్రపంచ స్థాయిలో తెలుగు సినిమాను నిలపాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు.